# ఆలయాన్ని అభివృద్ధిచేయడం అభినందనీయం



ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

## ● ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జనవరి 1 : బాగ్‌లింగంపల్లిలోని శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో దాత సాయంతో ఏర్పాటు చేస్తున్న షెడ్ నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగ దాత సుమన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు రవిచారి, బబ్లూ, డివిజన్ ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, దేవాలయం వ్యవస్థాపక వైస్ చైర్మన్ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజు గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**క్యాలెండర్ ఆవిష్కరణ ..**

సాయిగ్రూప్స్ 26 వార్షికోత్సవం సోమవారం గాంధీనగర్ ఆ సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాజ్యాసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు హాజరై నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతూ.. ప్రస్తుత సమాజంలో ప్రైవేట్ సెక్యూరిటీ కీలకంగా మారిందన్నారు. అపార్మెంట్ మొదలు ఏటీఎంలు బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఆస్తులను ప్రైవేట్ సెక్యూరిటీ రక్షిస్తుందన్నారు. సాయిగ్రూప్స్ చైర్మన్ డి.ఎస్.రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సెక్యూరిటీ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మురహరిగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, టీ.కే.ఎం.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ కె. లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపా, డీఎస్‌రెడ్డి

## కేటీఆర్‌కు శుభాకాంక్షలు..



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆ పార్టీ సీనియర్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్. – గోల్నాక, జనవరి 1



బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేత గెల్వయ్య. – అంబర్‌పేట

## అయ్యప్ప మహాపడి పూజ..



భోలక్‌పూర్ డివిజన్‌లోని దేవునితోటలో అయ్యప్ప గురుస్వాములు శ్రావణ్, వినోద్, స్వామి, పి. వినోద్ ల ఆధ్వర్యంలో సోమవారం 18వ అయ్యప్ప మహపడి పూజ నిర్వహించారు. బీఆర్‌ఎస్ గ్రేటర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్ హాజరై పూజల్లో పాల్గొన్నారు. – కవాడిగూడ, జనవరి1

## గవర్నర్‌కు వినతిపత్రం..



గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర రాజన్‌కు వినతిపత్రం ఇచ్చారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ గౌడ సంఘాల సమన్వాయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, బీసీ సంఘాల కన్వీనర్ కుందారం గణేశ్‌చారి గవర్నర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – చిక్కడపల్లి, జనవరి1

## వైభవంగా అయ్యప్ప పేటతుళ్లి మహోత్సవం



అయ్యప్ప టెంపుల్ వద్ద పేటతుల్లి మహోత్సవంలో స్వాములు

అంబర్‌పేట, జనవరి 1: శ్రీధర్మశాస్తా సేవా సంఘం అధ్యక్షుడు ఎం.చంద్రమౌళి గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి పేటతుళ్లి మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆచార్య ఆత్రేయ గురుస్వామి నేతృత్వంలో జరిగిన ఈ మహోత్సవంలో కన్నె, కత్తి, గంట, గధ, పేరు, గురుస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆడిపాడారు. అయ్యప్ప టెంపుల్ ముందు నుంచి గుడి చుట్టూ పేటతుళ్లి నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారిని పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎం. సతీశ్‌ముదిరాజ్, టి. వెంకటేశ్‌ముదిరాజ్, ఆవుల రాములు, శివకుమార్‌గుప్త, తిరుపతి గుప్త, రాఘువ, దిలీప్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు



చిక్కడపల్లి పోలీసులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. చిక్కడపల్లి సీఐ సీతయ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది. పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జనవరి 1

## సిండికేట్ బ్యాంక్.. మాక్ సొసైటీ.. ఎన్నిక



సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ మాక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా సయ్యద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడిగా వెంకట్, కార్యదర్శిగా పరమేశ్వర్, కోశాధికారిగా వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్. శ్రీనివాస్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. –కాచిగూడ, జనవరి1

## కొంగర జగ్గయ్య స్మారక పురస్కారాల ప్రదానం



పురస్కార గ్రహీతలు అనంద చక్రపాణి, నారాయణరెడ్డిలతో బైస దేవదాసు

ముషీరాబాద్, జనవరి 1: మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రముఖ సినీ నటుడు కొంగర జగ్గయ్య స్మారక పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు ముఖ్య అతిథిగా పాల్గొని సినీ నటులు అనంద చక్రపాణి, మాయకుంట్ల నారాయణరెడ్డిలకు కొంగర జగ్గయ్య స్మారక పురస్కారాలను అందజేశారు. అంతకుముందు నిర్వహించిన బహు భాషా కవి సమ్మేళనం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలితవాణి, సినీ కవి మల్లిక్, రాధా కుసుమ, మానస ఆర్ట్ థియేటర్స్ కార్యదర్శి రఘుశ్రీ, కోకా భవాని, రామచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు వేసి పోటీ పడ్డారు..



2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గోల్నాక ఖర్కానా లైన్‌లో మహిళలు రంగురంగుల ముగ్గులను వేసి ప్రతిభను చాటుకున్నారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు విద్యావతి, పి.రమాదేవి, ఝాన్సీ, చందనశర్మ, అన్నపూర్ణ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, జనవరి 1

## హెబ్రోన్ చర్చిలో ప్రార్థనలు ..



ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

చిక్కడపల్లి,జనవరి1: గోల్కొండ చౌరస్తాలోని ప్రముఖ హెబ్రోన్ చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బ్రదర్ జోసెప్ కురియన్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషంగా ఉండాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్. వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే..




బ్లాక్ బెల్ట్ ప్రదానోత్సవంలో పాల్గొన్న నిరంజన్‌రావు, ముత్యంరెడ్డి, గోపాల్‌రెడ్డి, కరాటే విద్యార్థులు

కాచిగూడ, జనవరి 1: ఆత్మ రక్షణకు కరాటే ఆయుధంలా పనిచేస్తుందని ఉపలోకయుక్త సభ్యుడు నిరంజన్‌రావు అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్‌లో ఉత్తీర్ణులైన 9 మంది కరాటే విద్యార్థులకు సోమవారం కరాటే బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ముత్యంరెడ్డి, అశోక్‌కుమార్, డాక్టర్ కృష్ణారెడ్డి, ఓయూ ప్రొఫెసర్ ఉమా మహేశ్వర్, డాక్టర్ వరుణ్యా, జీఎస్. గోపాల్‌రెడ్డి, మాస్టర్లు నర్సింగ్‌రావు, కరీం, అమృతరెడ్డి, ఘనసంతోషిని, నందిని పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో..



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా లోయర్ ట్యాంక్‌బండ్ లోని సాయిబాబా ఆలయంలో భక్తులు పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు విద్యార్థులకు వాటర్‌బాటిల్స్, పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. – కాచిగూడ, జనవరి1